# 462.

"క్రీస్తుయొక్క రక్తము మీ మనస్సాక్షిని యెంతో ఎక్కువగా శుద్ధిచేయును"

హెబ్రీ 9:14

పల్లవి: ఓ ప్రభువా నే దారి తొలగితి

నీ శరణు జొచ్చితిని - నీ ప్రేమను పొందితిని

1. నా పాపముల నే నొప్పుకొని

పశ్చాత్తాప పడితిని - పాపక్షమాపణ కలిగె॥ఓ॥

2. ప్రభుయేసు నీ రక్తము ద్వార

ప్రాయశ్చిత్తము జేసితివి - కడుగ బడితిని నేను ॥ఓ॥

3. నీ రక్తముతో నామది కడిగి

పాపఋణము తీర్చితివి - స్వతంత్రుని జేసితివి ॥ఓ॥

4. నీ రక్తముచే పాపము తొలగె

రక్షణ నే పొందితిని - పాపడాగులను తుడిచె ॥ఓ॥

5. నీ రక్తముచే నా శిక్ష తొలగె

బంధకముల తెంచితివి - నిర్దోషిగా తీర్చితివి ॥ఓ॥

6. నీరక్తముచే సహవాసమును

పరిపూర్ణత నొందుటకు - నను విజయుని జేసితివి ॥ఓ॥